విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 24, జనవరి 2024 4 పేజీలు



అత్యుత్సాహం ప్రదర్శించిన కార్యదర్శి..?

అడ్డుకున్న ఉన్నతాధికారులు..!

సమాధులు తవ్వి వాటర్ ట్యాంక్ నిర్మించతలపెట్టి కలెక్టర్‌ను కలిసి మొరపెట్టుకున్న కరేడు వాసులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయితీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ముఖ్యంగా కరేడు పంచాయతీ కార్యదర్శి నిర్ణయాలు ఎప్పుడూ కూడా ఎవరో ఒకరి మనోభావాలు దెబ్బతీసేలా ఉంటాయని పలువురు వాపోతున్నారు. ఇప్పుడు కరేడు పంచాయతీ పరిధిలో ట్యాంక్ నిర్మించాలని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కరేడులో ఎంతో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ వాటి వైపు పంచాయతీ కార్యదర్శికన్నెత్తి కూడా చూడనిలేదు. కాగా హుటా హుటిన ఎంతో కాలంగా సమాధులు నిర్మించుకొని చివర మజిలీగా ఉన్నవారి

గుర్తులుగా భూస్థాపితం చేసుకున్నటువంటి తమ పూర్వీకుల స్మశానపు గోరీలను కూడా చూసుకునే విధంగా లేకుండా చేస్తున్నారన్నారు. ఈ మేరకు ఒక సామాజిక వర్గం వారు లబోదిబోమంటూ కలెక్టర్ ను సంప్రదించి

2

షరతులు లేకుండా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం చెర్లోపల్లి రైతులు నెల్లూరుకు చెందిన కావేరి సీడ్స్ కంపెనీ నుండి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోయిన విషయం అందరికీ తెలిసిందే ఈ క్రమంలో మంగళవారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెర్లోపల్లి లో పొలాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కావేరి కంపెనీ సీడ్స్ మేనేజర్ శుక్రవారం తనతో మాట్లాడి రైతులకు నష్టపరహారం చెల్లిస్తామని చెప్పారని ఇప్పటికి మూడు రోజులు గడుస్తున్నా సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. నకిలీ విత్తనాలు వాడి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు వ్యవసాయ శాఖ మంత్రి పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. బడా కంపెనీ రైతులను ఆదుకోవడంలో ఎందుకు జాప్యం చూపిస్తున్నారని ప్రశ్నించారు. లక్షల రూపాయలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి కన్నా వ్యవసాయ శాఖ అధికారి మేలని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన కావేరి సీడ్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు అశోక్ ,వినయ్ ,సుమన్, నరసయ్య ,వేణు రెడ్డి, తెలుగుదేశం నాయకులతో పాటు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సోమశిల జలాల విషయంలో జలదంకి మండల రైతాంగానికి తీరని అన్యాయం..

ఎస్కేప్ ఛానల్ ఏ సందర్భంలో ఉపయోగించాలి?

విశాలాంధ్ర-జలదంకి : సోమశిల జలాశయం నీరు కావలి కాలువ పరిధిలోని జలదంకి మండలం రైతాంగానికి పూరి స్థాయిలో ఇవ్వకుండా రైతాంగానికి తీరని నష్టం చేస్తున్నారని పాలకులు, అధికారుల తీరును సోమశిల ప్రాజెక్టు మాజీ ఉపాధ్యక్షులు, జలదంకి మండలం టిడిపి సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్ర రెడ్డి ఆరోపించారు. ఐఎబీ సమావేశంలో కావలి కాల్వకు మూడు టీఎంసీలు నీరు కేటాయిస్తున్నట్లు చెప్పారని, ఆ నీరంతా జలదంకి మండలం రైతాంగానికి లేకుండా కావలి ఎమ్మెల్యే తీసుకెళ్తున్నారు అన్నారు. ఒక్కొక్క ఎమ్మెల్యే ఒక్కొక్క సామ్రాజ్యాన్ని స్థాపించుకుని, వారి సామ్రాజ్యానికి గిరి గిసుకొని సాగునీరు పారించుకుంటున్నారని అన్నారు. కావలి ఎమ్మెల్యే రాజ్యాన్ని స్థాపించుకుని ఆ రాజ్యానికే నీళ్లు తీసుకెళ్తున్నారు తప్ప, జలదంకి మండలం రైతాంగాన్ని పట్టించుకోవడంలేదని, ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు, జలదంకి మండల వైసీపీ నేతలు ఈ విషయంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడం వలననే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కావలి పట్టణానికి తాగునీరు కావాలంటే చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నీళ్లు తీసుకొస్తారని, ఇప్పుడు మాత్రం ఒక్క చుక్క నీరు కూడా రానియక పోవడం శోచనియమన్నారు. జలదంకి మండలం రైతాంగం చూస్తున్నారని ,పరిస్థితి ఇలాగే కొనసాగితే చినక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కావలి పట్టణ తాగునీటికి నీళ్లు వెళ్లే సమయంలో తగిన

విధంగా గుణపాఠం రైతులే చెబుతారన్నారు. ఎస్కేప్ ఛానల్ ద్వారా, వాగుల ద్వారా కావలి ఎమ్మెల్యే ఆయన రాజ్యానికి సోమశిల జలాలు తీసుకెళ్తున్నారని, ఫ్లడ్ వచ్చిన సమయంలో ఎస్కేప్ ఛానల్ ఉపయోగించుకోవాలని, అంతేతప్ప మామూలు సమయాలలో ఎస్కేప్ ఛానల్ గేట్లు ఎత్తే అధికారం ఏ అధికారికి కూడా లేదన్నారు. జలదంకి మండలం వైసిపి నేతలు తమ పోరాట పటిమను చూపలేకపోతున్నారని అన్నారు. సోమశిల ప్రాజెక్టులో 78 టీఎంసీల నీళ్లు ఉన్న సమయంలో 12 టీఎంసీల నీటిని కావలి కాలువకు కేటాయించారని, ఈ సంవత్సరం సోమశిల ప్రాజెక్టులో 36 టిఎంసిలు వచ్చాయని ఆ దామాషా ప్రకారం చూసుకుంటే ఐదు నుంచి ఆరు టీఎంసీల నీటిని కావలి కాలువకు కేటాయించాల్సి ఉందన్నారు. ఎస్సీ పాలెం మేజర్ క్రింద ఉన్న నాగులవరం తదితర చెరువులు

2

ప్రతి గ్రామాభివృద్ధికి ప్రత్యేక మెనిఫెస్టో..

వెంకట్రావుపల్లిలో విజయీభవ యాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : గడప దాటకుండా ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సచివాలయం, వాలంటీర్, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ లు ఏర్పాటు చేసి గ్రామ స్వపరిపాలనతో మార్పు శ్రీకారం చుట్టారని, గ్రామంలోనే సమస్యల పరిష్కారానికి గ్రామంలోనే ఏర్పాటు చేసిన ఇలాంటి వ్యవస్థలతో మార్పుకు శ్రీకారం చుట్టారని, అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకునేందుకు ప్రజలు ఆశీర్వదించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటివిక్రమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు వెంకట్రావుపల్లిలో మంగళవారం విజయీభవయాత్రను కొనసాగించారు. వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇస్తూ దీవించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయం, దర్గాలలో ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డుపరిధిలోని ప్రతి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి స్థానికులను ఆప్యాయంగా పలకరిం చారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, ఏమైనాసమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలంటూ ప్రజలను కోరుతూ యాత్రను కొనసాగించారు. అనం తరం ప్రచారరథంపై నుంచి

ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం, వారిని పేదరికం నుండి దూరం చేసే లక్ష్యంతో పని చేశారని, ప్రతి గ్రామంలో స్వపరిపాలనకు నాంది పలుకుతూ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల ఇబ్బందులను తొలగించారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో పాటు ప్రభుత్వ వైద్య శాలల్లో మార్పులు తీసుకొచ్చి ప్రజలకు వైద్యం మరింత చేరువ చేశారని వివరించారు. గత ప్రభుత్వం అమరావతి ఒక్క ప్రాంతాన్నే అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలందరి సంక్షేమాన్ని మరిచిపోయారని, రైతుల వద్ద నుండి 30 వేల ఎకరాల భూములు తీసుకున్నారని, వారి పార్టీ నేతలే 10 వేల ఎకరాలు స్వంతంగా ఉంచుకుని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు రూ. 5లక్షలు కోట్లు అవసరమంటూ తిరిగారని అన్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన అనంతరం

2

బీసీల నమ్మకద్రోహి సీఎం వైఎస్ జగన్

పథకాలు లేవు... రుణాలు రావు

ఓట్లు మావి, పదవులు మీ సామాజిక వర్గానికా ?

రాబోయే ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం

జయహో బిసి.. కార్యక్రమంలో నేతల గర్జన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మా ఓట్లతో గద్దెనెక్కి, ఎన్నికలయ్యాక మా వెన్నుముక విరిచేస్తావా ? మా ఓట్లు మీకు కావాలి, పదవులకు మాత్రం పనికిరామా ? మమ్మల్ని ఏం ఉద్ధరించావని మరో సారి నీకు ఓటు వేయాలి ? ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి, తర్వాత మమ్మల్ని నట్టేట ముంచుతావా ? ఈసారి మా సత్తా ఏంటో చూపిస్తాం. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మట్టికరిపించి, నిన్ను ఇంటికి పంపిస్తాం... అంటూ బీసీ నేతలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విరుచుకు పడ్డారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు పలువురు నేతలు హాజరై వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కందుకూరు పట్టణ మరియు కందుకూరు మండల పరిధిలోని బీసీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఈ ప్రభుత్వంలో తాము పడుతున్న కష్టాలు, ఎదురవుతున్న అవమానాలను, ఆవేదనను పంచుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక 75 మందికి పైగా బీసీలు హత్యకు గురయ్యారని, వేలాదిమంది పై దాడులు జరిపి, తిరిగి వారిపైనే అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని

విమర్శించారు. రాష్ట్రంలో 16 యూనివర్సిటీలు ఉంటే... తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వైస్ ఛాన్స్ లర్ పదవులు వివిధ వర్గాలకు సమానంగా కేటాయించారని గుర్తు చేస్తూ.. వైసీపీ ప్రభుత్వంలో 15 మందిని ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించారని అన్నారు. ప్రభుత్వానికి సలహాదారులుగా నియమించడానికి కూడా బీసీలు పనికి రారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేసిన 30కి పైగా పథకాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేశారని తెలిపారు. బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి, బీసీలకు పథకాలు, సబ్సిడీపై రుణాలు, చేతివృత్తుల వారికి పరికరాలు అందజేశారని ఆయన గుర్తు చేశారు. అప్పటి స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి ఇప్పటి చంద్రబాబు నాయుడు వరకు రాజకీయంగా బీసీలకు ఎన్నో పదవులు, అవకాశాలు కల్పించిన విషయాన్ని కూడా తెలియజేశారు. చట్టసభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను చంద్రబాబు నాయుడు కల్పిస్తే, జగన్మోహన్ రెడ్డి వాటిని 24 శాతానికి కుదించారని విమర్శించారు. కందు

2

అత్యుత్సాహం ప్రదర్శించిన కార్యదర్శి..?

(మొదటి పేజీ తరువాయి)

తమ గోడు విన్నవించుకొని వచ్చారు అయితే సదరు అధికారికి మాత్రం ఇలాంటి మానవతా సంబంధమైన విలువలు ఏమాత్రం పట్టకుండా జంగిల్ క్లియరెన్స్ పేరిట తమ పూర్వీకుల సమాధులు నేలమట్టం చేశారని ఇలాంటి ఎన్నో అవకతవకలకు పాల్పడుతున్నారు అని ఒకసామాజిక వర్గం ప్రజలు ఎవరికి విన్నవించుకోవాలో తెలియక పై అధికారులకు అర్జీల రూపంలో సమర్పించుకునే పనిలో పడ్డారు. ఈ వివాదం ప్రజలలో తీవ్రమైన చర్చనీయాంశంగా మారిన తరుణంలో పై అధికారులు రంగప్రవేశం చేసి వివరాలు సేకరించి పూర్వపరాలు పరిశీలించి అయ్యగారి నియంత పోకడలను అర్థం చేసుకొని బాధితులకు అండగా నిలిచి స్మశానం లో ఎలాంటి కట్టడాలు జరపమని హామీ ఇచ్చారు అని సమాచారం. ఇంత జరుగుతుంటే సదరు ఉద్యోగి మాత్రం ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని రాజకీయ నాయకుడి లా మాట్లాడటం కూసింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

జలదంకి మండల రైతాంగానికి తీరని అన్యాయం..

(మొదటి పేజీ తరువాయి)

అలుగులు పారుతున్నాయని, ఇంకా కూడా కావలి ఎమ్మెల్యే వాగుల ద్వారా చివరి ప్రాంతంలో ఉన్న చెరువుకు నీళ్లు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్నారు. గత ప్రభుత్వాల పాలనలో సాగునీటి కమిటీలు ఉండేవని, ఐఏబి సమావేశంలో సాగునీటి కమిటీల నేతలతో పాటు, రైతు నాయకులు,ప్రతిపక్ష పార్టీలను సమావేశానికి ఆహ్వానించి నిర్ణయాలు తీసుకునేవారని, వైసిపి పాలనలో ఆ విధానాలను విడనాడారన్నారు. ఒకవేళ పిలిచినా వారికి తగిన గౌరవం ఇస్తారనే నమ్మకం లేదన్నారు.అందువలననే ఈ రోజు(మంగళవారం) అధికారులు మీటింగ్ కి పిలిచినా తాము వెళ్ళలేదన్నారు.జలదంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు ఎస్ వి పాలెం మేజర్ కు పూర్తిస్థాయిలో సాగునీరు ఇచ్చారని, ఈరోజు నుంచి జలదంకి మండల రైతాంగానికి ఎస్వీ పాలెం మేజర్ కింది భాగంలో వారికి నీళ్లు ఇస్తామని చెప్పడం మంచిదేనని, సంఘం బ్యారేజి వద్ద 500లేక 600 కేసెక్కుల నీటిని విడుదల చేసి, ఈ నీటిలో ఎస్వీ పాలెం మేజర్ కు 100 కేసెక్కులు కేటాయించి, మిగిలిన నీటిని వారం పది రోజులపాటు జలదంకి మండలంలోని మేజర్లు చెరువులకు నీటిని విడుదల చేయాలన్నారు. ఆ తరువాత ఎస్వీ పాలెం మేజర్ కు మేజర్ కింద భాగానికి తగిన విధంగా నీటిని కేటాయిస్తే పంటలన్నీ పండుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జలదంకి మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, ఆ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం రైతు నాయకులు భాస్కర్ రెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, పచ్చ పెంచలనాయుడు, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామాభివృద్ధికి ప్రత్యేక మెనిఫెస్టో..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, పేదరికం తగ్గు ముఖం పట్టాలనే ఉద్దేశ్యంతో పాలన సాగించారని, రూ.3లక్షల కోట్లను ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం సచివాలయంలోనే సమస్య నమోదు పుస్తకాన్ని ఏర్పాటు చేసి సచివాలయ పరిధిలో సమస్యలను పరిష్కరించేలా చేశామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ముఖ్యమంత్రి అందచేస్తున్న సంక్షేమాన్ని వివరించడంతో పాటు ప్రజలు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా మరింత మంది సంక్షేమ పథకాలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. వెంకట్రావుపల్లి సచివాలయం పరిధిలో మౌళిక సదుపాయాల కల్పన కోసం రూ.40లక్షల వరకు నిధులు కేటాయించడం జరిగిందని, సీసీరోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ ప్రాంత ప్రజలు కోరిన మేరకు మిగిలి ఉన్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, శ్మశానానికి దారి తదితర వసతులు ఏర్పాటు చేస్తామని, ప్రతి ప్రాంతానికి మెనిఫెస్టోను ఏర్పాటు చేసి భవిష్యత్తులో చేసే పనులను మీకు చెప్పే చేస్తానని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు. గడప దాటకుండా సంక్షేమాన్ని అందచేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న పాలన తెచ్చిన వాలంటీర్ వ్యవస్థ, సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలు ప్రజలందరికి తెలుసునని, ఆ వ్యవస్థలు ప్రజలందరికి ఎంతటి సేవలందిస్తున్నాయని దేశమంతా తెలుసునన్నారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని, వారు అధికారంలోకి వస్తే వీటన్నింటిని రద్దు చేసి మళ్లీ వాళ్ల పార్టీ నాయకుల ఇళ్లకు ప్రజలు పరిగెత్తే విధంగా చేస్తారని, ప్రజలే ఆలోచించి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వార్డులో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జేసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ దగుమాటి శివకోటారెడ్డి, నాయకులు ఆంధ్రా సుబ్బారెడ్డి, ఆంధ్రా రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విక్రమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర -మర్రిపాడు : తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మంగళవారం బ్రాహ్మణపల్లి మేకపాటి నివాసానికి విచ్చేశారు. ఆయనను స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. తేనీటి విందు అనంతరం ప్రస్తుత రాజకీయ అంశాల గురించి వారు ముచ్చటించుకున్నారు.గతంలో దివంగత మంత్రి గౌతమ్ రెడ్డితో తనకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇదే సంక్షేమ పాలన కొనసాగేలా అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలం బొమ్మలచెరువు లోని కాకుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 3000 మంది యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నియోజక వర్గం టీడీపీ నాయకులు కాకల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది సంక్రాంతి పండుగ సందర్భంగా 150 చెట్లు వివిధ ఆటల పోటీల్లో పాల్గొన్నాయి. వీరందరికీ లోకేష్ జన్మదిన సందర్భంగా బహుమతులు అందజేశారు. హలో లోకేష్ అనే పదాలతో కూడిన మాధవరం ఏర్పాటు చేశారు. భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీనియర్ రెజ్లింగ్ పోటీలలో టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కాకినాడ జిల్లా పిఠాపురం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ రెజ్లింగ్ పోటీలను రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో జనవరి 21, 22 తేదీలలో క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాల బి ఎ మూడవ సం. విద్యార్థి కే. రాజేంద్ర, సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డాక్టర్ పి రాజగోపాల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ సి హెచ్ శంకరరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె ఆర్ కరుణ కుమార్ లు విద్యార్థికి అభినందనలు , శుభాకాంక్ష లు తెలియజేసారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా సంబరాలు నిర్వహించారు.. పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంతోషంతో బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ జిందాబాద్ నారా లోకేష్ జిందాబాద్ అంటూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి తెలుగుదేశం యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గౌస్ బాషా, విజయభాస్కర్ రెడ్డి, పులిమి శైలజ రెడ్డి, చౌదరి, వెంకటయ్య, మంగమ్మ, ఎన్నారై మీరామొహిద్దీన్, శివారెడ్డి, బుజ్జి రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ నారాయణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా హాజరయ్యారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర పార్టీ బలోపేతానికి కార్యకర్తల మనో ధైర్యానికి దోహదపడిందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని అన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1, 2 వార్డులకు సంబంధించి రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 9.00 గంటలకు పట్టణంలోని అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ లో క్యాంపు నిర్వహిస్తామని, ప్రజలు హాజరై వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పట్టణ ప్రముఖులు, గౌరవ వార్డు సభ్యులు అన్నీ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది హాజరుకావాలని కోరారు.

బీసీల నమ్మకద్రోహి సీఎం వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

కూరు నియోజకవర్గంలో ప్రధానమైన ఏఎంసీ చైర్మన్, మాలకొండ దేవస్థానం చైర్మన్ పోస్టులను గతంలో బీసీలకు కేటాయించిన విషయాన్ని కూడా నాగేశ్వరరావు గుర్తు చేశారు. తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాల పనితీరును పోల్చి చూసుకొని, ఎవరి హయాంలో బీసీలకు మేలు జరిగిందో గమనించాలని నాగేశ్వరరావు కోరారు. ఈ విషయాలన్నీ తోటి బీసీ సోదరి సోదరీమణులకు విడమరిచిచెప్పి, రాబోయే ఎన్నికల్లో వారంతా జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం నేర్పేలా, తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికేలా కృషి చేయాలని నాగేశ్వరరావు బీసీ నేతలు అందరికీ విజ్ఞప్తి చేశారు. జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు మొదటి నుంచి వెన్నుముకగా నిలిచారని, అలాగే తెలుగుదేశం పార్టీ వైపు నుంచి కూడా వారికి అధిక ప్రాధాన్యత దక్కిందని అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వెన్నుముకలు విరిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు గొప్పగా చెప్పుకోవడం తప్ప, బీసీ సమాజానికి జగన్మోహన్ రెడ్డి చేసిన మరో మేలు ఏమీ లేదని అన్నారు. ఈసారి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి బీసీలంతా తగిన రీతిలో గుణపాఠం చెప్పబోతున్నారని జోస్యం చెప్పారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగ రాజు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో బీసీలంతా వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. ఎన్నికలు వచ్చి నప్పుడల్లా బీసీలకు ఏవో నాలుగు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటున్నారని, పదవుల విషయానికొచ్చేసరికి మొండి చెయ్యి చూపిస్తున్నారని విమర్శించారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడుతూ, ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాత్రమే బీసీలకు మేలు జరిగిందన్నారు. రాజకీయపరంగా, పథకాల పరంగా చంద్రబాబు నాయుడు గారు బీసీలకు పెద్దపీట వేసారని, ఆ విషయాన్ని ప్రతి బీసీ సోదరుడు గమనించాలని సూచించారు. మళ్లీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితేనే బీసీల బతుకులు బాగుపడతాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అక్కడ చంద్రబాబునాయుడు గారిని, కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేలా బీసీలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు ముచ్చు శీను సవిడి బోయిన కృష్ణ తదితర బీసీ నాయకులు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు.

పొట్లూరి పోలయ్యకు నివాళులు అర్పించిన పసుపులేటి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న పోట్లూరు పోలయ్య అనారోగ్యంతో మంగళవారం హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పసుపులేటి సుధాకర్ ఆదేశాలతో ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు పోలయ్య నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలయ్య ఆత్మ శాంతించాలని, స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకున్నారు.

రహదారి భద్రత మాసోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

09

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు లో భాగంగా కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్లు ను ఈరోజు అనగా 23.01. 2024 ఆవిష్కరించారు 2024 సంవత్సర జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ను "రహదారి భద్రత - మనందరి బాధ్యత " గా కేంద్ర ప్రభుత్వము వారు నిర్వహించటం జరిగినది, ఈయొక్క రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 20 వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వ తేదీ వరకు జరుగుతాయని కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ తెలియచేసారు. ఈ కార్యక్రమములో భాగంగా రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన సందర్బంగా పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణి-నళినీ దేవి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు యువ నాయకులు నారా లోకేష్ గారి 40 వ జన్మదినం సంధర్భంగా కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఉన్నం నళినీ దేవి పారిశుధ్య కార్మికుల కు వస్త్రాలు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమం లో భాగంగా ఉన్నం నళినీ దేవి మాట్లాడుతూ రాష్ట్రం లో నగర పంచాయతీ మున్సిపాలిటీలలో ఎన్నో రోజులుగా సమస్యలు ఎదుర్కొంటున్న పారిశుధ్య కార్మికుల కు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు, అదే విధంగా వారి సమస్యల పట్ల వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను దుర్మార్గ చర్య గా అభివర్ణించారు, వారు తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం వలనే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయి అని అన్నారు, చివరిగా పారిశుధ్య కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటాను అని అన్నారు. ఈ వస్త్రాలు పంపిణీ సమయం లో నళినీ దేవి గారు వారందరినీ స్వంత మనుషులు లా అక్కున చేర్చుకోవడం తో వారందరూ భావోద్వగానికి లోనయ్యారు. అదే విధంగా ఎల్లవేళలా తే దే పా నాయకురాలు నళినీ దేవి తమ వెంట ఉండటం ప్రశంసనీయం అని కొనియాడారు. చివరిగా ఉన్నం నళినీ దేవి తో కలిసి పారిశుధ్య కార్మికులు అందరూ మనస్ఫూర్తిగా లోకేష్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం నళినీ దేవి తో పాటు తేదేపా రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ గారు, తేదే పా టౌన్ అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు గారు, బడేవారిపాలెం మాజీ ఎంపీటీసీ పొడపాటి నరసింహం గారు మరియు తేదేపా సీనియర్ నాయకుడు పొడపాటి రాములు గారు తదితరులు పాల్గొన్నారు.

తుమాయి గ్రామంలో బిజెపి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలంలోని తూమాయి గ్రామ పంచాయతీలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమమునకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్. ఎస్. ఆర్ నాయుడు ,ఎంపీడీవో, మండల స్థాయి వివిధ శాఖల అధి కారులు పాల్గొన్న కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన,విశ్వకర్మ యోజన, జన్ దన్ యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, అటల్ పెన్షన్ యోజన,జీవన్ జ్యోతి బీమా యోజ న, కిసాన్ సమ్మన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన ఇలా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి, వాటి ప్రయోజనాల గురించి, సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా వివ రించారు. అదేవిధంగా కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజ లందరికీ తెలియజేసే విధంగా అధి కారులు చూసుకోవాలని, అర్హులైన వారందరికీ అవి అందేలా చేయాల ని,అది ప్రభుత్వ అధికారుల విధి అని తెలియజేశారు. తదుపరి ఆ యుష్మాన్ భారత్ కార్డులను, ఉజ్వ ల పథకం కింద వచ్చినటువంటి హెచ్ పిగ్యాస్ కనెక్షన్లను,నరేంద్ర మోడీ క్యాలెండర్లు, నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన కరపత్రములు, అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎస్. ఆర్ నాయుడుతో పాటు, వివి ధ డిపార్ట్మెంట్ల అధికారులు, రాపూ రు మండల అధ్యక్షుడు దూడల పెంచలయ్య, ప్రభాకర్, శివ ప్రసాద్ మొదలగు భారతీయ జనతా పార్టీ మండల మరియు గ్రామస్థాయి నా యకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మా యూత్ మాజీమంత్రి ఐకాన్ నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు మనుబోలులోని పరమటి సంఘం గిరిజన కాలనీ లో కేక్ కటింగ్ చేశారు. స్కూల్ పిల్లలకి ఫ్రూట్స్ బిస్కెట్లు కేక్ పంచీ పెట్టారు. మనుబోలు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనుబోలు టౌన్ అధ్యక్షుడు సాని. వెంకటరమణయ్యా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేరెడ్డి .కోదండరామిరెడ్డి ,దండు .చంద్రశేఖర్ రెడ్డి ,సర్వేపల్లి యువత అధ్యక్షుడు శివుడు రాజా గౌడ్ ,మండల బీసీ సెల్ అధ్యక్షులు చలగిరి. ప్రసాద్, పచ్చిపాల .శేఖర్ రెడ్డి ,చంద్రారెడ్డి ,ఏకాంబరం. సుబ్బయ్య, కన్నా. వెంకటరమణయ్య ,వెంకట కృష్ణయ్య, ఏరా. రవి, బండి కట్టు. రవి, రావుల. జితేంద్ర గౌడ్, మానుగుంట. సుధాకర్ రెడ్డి ,గుంజీ. సతీష్ చల్లా. జనార్ధన్, మద్దూర్. వినీత్, చేవూరు. రమేష్ ,పెనుబాక. సిధు, బీసీ కాలనీ శ్రీధర,పవన్ ,కన్నా వెంకటేశ్వర్లు ,పవన్ కుమార్ రెడ్డి ,బాబు బాయ్,ఉడతా. విజయ్, సుధీర్ ,శ్రీనివాస్ రెడ్డి ,ప్రసాద్ , రాజేంద్ర .తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోగోలు మండలంలో నారాలోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండల తెలుగుదేశం పార్టీకార్యాలయంలో మంగళ వారంతెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ జన్మదినవేడుకలుఆపార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలోఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు నారాలోకేష్ జన్మదిన వేడుకలసందర్భంగా కేకుకట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటవెంకరెడ్డి కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి కాంద్ర రఘురామయ్య ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి లేలపల్లి సుధీర్ బాబు అన్నంగి ఆదిశేషయ్య వంటేరు ప్రసన్న కుమార్ ఆవులసురేష్ పి మనోహర్ సిహెచ్ కాంతి యు రవి పైడి హర్ష పుట్టా సుబ్బారావు కే సుబ్బారెడ్డి పాల కీర్తి శ్రీనివాసులు నాటక రాని రంగయ్య నాటక రాణి భాస్కర్ ధన్యాసి శ్రీధర్ వై శ్రీనివాస్ రెడ్డి బంక జయరాజ్ బంక ఫిలిప్ కే మోహన్ ఏ శ్రీనివాసులు రెడ్డి కాకి తిరుపతి వావిళ్ళ శ్రీనివాసులు, గంగోల్ బిప్రదీప్ జీవినీత్ జిఅజయ్ బి ఉదయ్ అంజయ్యయాదవ్ తాళ్లూరు సుబ్బారావుతాళ్లూరుమాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు

విశాలాంధ్ర-జలదంకి: టిడిపి ఆశా జ్యోతి, యువ నేత నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా మంగళ వారం జలదంకి లోని టిడిపి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీ కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి కంచర్ల వినోద్ ,జనసేన ఉదయగిరి నియోజకవర్గం నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, మండలానికి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాపూరులో నారా లోకేష్ జన్మదిన సంబరాలు

విశాలాంధ్ర-రాపూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడు కలు రాపూరు పట్టణంలో రాపూ రు మండల టిడిపి అద్యక్షులుదందోలు వెంకటేశ్వర్లు రెడ్డి మరియు తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపుడి రాఘవ రెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పచ్చగళ్ళ రత్నయ్య , బొ మ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి,డాక్టర్ వేణు, శ్రీపురం రాజా, చింతకుంట రాజా, భాస్క ర్, జనసేన వీర మహిళ కొండాపురం కస్తూరి, జనసేన, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధవరం పాఠశాలలో సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర- రాపూరు: భారత దేశ స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం సిద్ధవరం గ్రామంలోని ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు అర్పించా రు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని సయ్యద్ షకిల ఆధ్వర్యంలో సుభా ష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలవేసి ఉపాధ్యాయులు విద్యార్థులు సుభాస్ చంద్ర బోస్ ను స్మరిం చుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.గాంధీజీ ఒకవైపు అహింసావాదంతో స్వాతం త్రం కోసం పోరాటం చేస్తుండగా, సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయిధ పోరాటం ద్వారానే బ్రిటిష్ వారిని తరిమికొట్టొచ్చని ఆదిశగా పోరాటం చేసిన గొప్ప వీరుడు అని పేర్కొన్నారు. దేశం కోసం వీరమరణం పొందిన వారిలో సుభాష్ చంద్రబోస్ ఒకరని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రధానంగా యు వత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాపూరు పట్టణానికి చెందిన సయ్యద్ షఫీ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జన్మదినవేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వ నాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలో భరతమాత ముద్దుబిడ్డ స్వతంత్ర సమర యోధుడు నేతాజీసుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద ఆధ్వ ర్యంలో మంగళవారంఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .పై కార్యక్రమంలో మాజీ సైనికులు అర్పత్ రాజ్ , నారాయణ, విజయ ప్రతాప్ రెడ్డి,విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలుతదితరులు ఉన్నారు.

మనుబోలు మండల రైతులకు మంత్రి క్షమాపణ చెప్పాలి :మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల రైతులకు మంత్రి కాకాని క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి సోమిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మనుబోలు మండలం కాగితాల పూరు లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలలకు బండేపల్లి కాలువ పనులు ప్రారంభిస్తామని మాట ఇచ్చి మంత్రి కాకాని విస్మరించారని మండల రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు. తాను 11% సబ్సిడీతో బండేపల్లి కాలువ నిధులు మంజూరు చేయిస్తే కాకాని అడ్డుకున్నారని పేర్కొన్నారు ప్రస్తుతం ఐదేళ్లు కా వస్తున్న బండేపల్లి కాలువ పూసే లేదని గుర్తు చేశారు మండల రైతులు అన్ని గమనిస్తున్నారని మరో మూడు నెలల్లో మంత్రి కాకా నీకు ఇంటికి పంపడం ఖాయమని అన్నారు సోమిరెడ్డి సమక్షంలో 15 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు బా నా సంచా మేడ తాళాలు పూల వర్షంతో మాజీ మంత్రి సోమిరెడ్డికి టిడిపి నాయ కులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది ఈ సందర్భంగా వారిని కండువా కప్పి పార్టీలోకి మాజీ మంత్రి సోమిరెడ్డి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి ,బొమ్మి సురేంద్ర, పచ్చిపాల రామిరెడ్డి, రమేష్ రెడ్డి, మధు నాయుడు, కృష్ణమ నాయుడు, వేదచర్ల వెంకటరమణారెడ్డి, చిట్టిబాబు సాని వెంకటరమణయ్య ,శివుడు రాజా గౌడ్ ,సుధాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, రవి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలసంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేసిన యువనేత లోకేస్

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రశంస

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 15వ డివిజన్లో జరిగిన లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నకోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూటిడిపిఅధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నారా లోకేష్ పార్టీ క్యాడర్ కి ఆయన ఒక రోల్ మోడల్ ని శ్రీనివాసులు రెడ్డి అన్నారు.ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల్లో జగన్మోహన్ రెడ్డికి సరైన మొగుడు లోకేష్ అనివ్యాఖ్యానించారు.నారా లోకేష్ జన్మదినం సందర్భంగా 15 డివిజన్లో పెంచిల్ నాయుడు,శ్రీనివాస్ నాయుడు, కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అభిమానులు పార్టీ నేతల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తలపై అనేక దాడులు జరిగాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. జగన్మోహన్ రెడ్డి విధానాలకు నిరసనగా నెల్లూరు సిటీ నుంచే పోరాటాలు ప్రారంభించామని గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని.. ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.జగన్ ప్రభుత్వంలో రౌడీయిజం, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని. వాటికి త్వరలోనే నారాలోకేష్ చరమగీతం పాడుతారని అన్నారు.జగన్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకనిపిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెంచలనాయుడు, అంచురిశ్రీనివాసులు నాయుడు,ఆకులహనుమంత్ రావు, కళ్యాణి, నాలిశెట్టి శ్రీనివాసులు, బషీర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెనుశిలక్ష్మినరసింహ స్వామిని ద ర్శించుకున్న ఎంఎల్ఏ ఆనం

21

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లో వెలసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో వెల సియున్న శ్రీ పెనుశిలక్ష్మినరసింహ స్వామి మంగళవారం వేంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యులు మాజీ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి దర్శించు కున్నారు.ఆలాయ ప్రదాన ఆర్చకులు,వెద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అశ్వీరధనలతో తీర్ద ప్రసాదములు అందజేసారు.

ఆర్థిక బకాయిల చెల్లింపు కోసం మూడు దశల పోరాటం- బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు ,ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ బహుజన టీచర్ అసోసియేషన్ దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టింది .ఇందులో భాగంగా మంగళవారం మండల స్థాయిలో ఎంఈఓ ఎంఆర్ఓలను కలిసి వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా రేపు అనగా జనవరి 24న డివిజన్ స్థాయిలో నిరసనకార్యక్రమం ఉంటుందనిబిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు మాస ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో జనవరి 28వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని, అలాగే ఫిబ్రవరి 5వతేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని వారు తెలియ జేశారు.పోరాటంలోభాగంగా నల్లరిబ్బన్లుధరించివిధులకు హాజరయ్యారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర-జలదంకి : మండలంలోని చామదల, బ్రాహ్మణ కాక, బికె అగ్రహారం గ్రామాల పరిధిలోని వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. వింజమూరు ఏడిఏ రామిరెడ్డి , జలదంకి వ్యవసాయ అధికారిని శైలజ లు సాగులో ఉన్న వరి పైరును పరిశీలించి రైతన్నలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ లోపు రైతులు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ తోనే ప్రభుత్వ పథకాలకు అర్హత ఉంటుందన్నారు.

గణతంత్ర వేడుకలకు ఘన ఏర్పాట్లు

నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఈనెల 26 వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, వేడుకల్లో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిలా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 75 వ రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో సాయంత్రం 5.30 గంటల నుంచి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. వేడుకల్లో పాల్గొనేవారికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. వేడు కల్లో నగర ప్రజలు ,జిల్లా అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే అధికారులంతా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు.

పండుగలా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని పార్టీ కార్యాలయంలో పండుగలా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, నారా లోకేష్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో యువతకు ఐకాన్ గా నిలిచారని అన్నారు. చిన్న వయసులో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, మారుమూల పల్లెల్లో సైతం భారీ ఎత్తున సిసి రోడ్లు నిర్మించారని గుర్తు చేశారు. యువగళం పేరుతో ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్ర, రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు రకరకాల కుట్రలు చేశారని, అయినా వాటన్నిటినీ అధిగమించి నారా లోకేష్ దిగ్విజయంగా పూర్తి చేశారని అన్నారు. ఆ సందర్భంలో ప్రజలకు దగ్గరగా వెళ్లి వారి సమస్యలను బాధలను తెలుసుకోవడంతో పాటు, ఆయన ఇచ్చిన భరోసా ప్రజల్లో కొండంత ధైర్యాన్ని నింపిందనీ తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో రెండు రోజులపాటు జరిగిన లోకేష్ పాదయాత్ర, ఈ ప్రాంత ప్రజలకు భరోసా కల్పించిందని చెప్పారు. కార్యకర్తలను కాపాడుకునే విధంగా, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్న ఆలోచన నారా లోకేష్ మదిలో నుంచి వచ్చిందేనన్నారు. పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్న నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సంపూర్ణ జీవనం కొనసాగించాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తామంతా నారా లోకేష్ సైన్యం అని చెబుతూ, ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన స్ఫూర్తితో ముందడుగు వేస్తామని నాగేశ్వరరావు తెలిపారు.

15 మందికి తోపుదు బండ్లు పంపిణీ

నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు గారి ఆర్థిక సహకారంతో 15 మంది చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ ఈ సందర్భంగా కందుకూరు లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 150 మంది కి పైగా రోగులు, ఆసుపత్రి సిబ్బందికి ఇంటూరి నాగేశ్వరరావు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిది బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్యభాగ కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తన్నీరు ఏడుకొండలు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాయపాటి శ్రీనివాసరావు నాయకులు వడ్డెర రవిచంద్ర, షేక్ మున్నా, చుండూరి శీను, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, మధిర మధు, భవనాసి వెంకటేశ్వర్లు, సోంపల్లి మనోహర్, ఈదర సుధాకర్ మహిళా నాయకులు కల్లూరి శైలజ, కంసాని మయూరి, ద్రాక్షాయిని మల్లవరపు సీత, ఎస్తేరమ్మ వివిధ వార్డు, గ్రామ అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు...